క్లుప్తంగా

సయ్యద్ సైద్ మంజన్ దర్గాలో ప్రార్థనలు



ప్రార్థన చేస్తున్న వీర్లపల్లి శంకర్

కొందుర్గు: కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలోని సయ్యద్ సైద్ మంజన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అల్లాను కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాసుయాదవ్, ఫయూమ్, శబ్బీర్, దావూద్, హైమద్, ఇజ్జాని, మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వారికే మద్దతు

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



మాట్లాడుతున్న అల్లి దేవేందర్

షాబాద్: ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వారికే తాము మద్దతు ఇస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నాలు, నిరసన దీక్షలు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తమ వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని ఆశ కార్యకర్తలు, దేవేందర్ పేర్కొన్నారు. తమను గుర్తించి తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చే పార్టీ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, మాధవి, కోశాధికారి జయమ్మ పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి రక్షకులు

ఎంపీపీ ఎల్లనమోని రవీందర్‌యాదవ్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీపీ రవీందర్ యాదవ్

కేశంపేట: బీఆర్ఎస్‌కి కార్యకర్తలే రక్షకులుగా ఉంటారని ఎంపీపీ ఎల్లనమోని రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం కేశంపేట గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ గెలుపునకు కష్టపడితే వారికి రానున్న కాలంలో పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లుగా చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని ఆయన సూచించారు. రానున్న రోజుల్లో రూ.400లకే గ్యాస్ సిలిండర్, పింఛన్‌ను రూ.5వేలకు దశలవారీగా పెంచనున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో యాదవ సంఘం సభ్యులు అమరేశ్, శ్రీకాంత్, రవీందర్, రమేశ్, వెంకటయ్యతో పాటు సుమారు 80మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ విశ్వనాధం, శ్రీశైలంగౌడ్, నారాయణరెడ్డి, దశరథ, మురళీమోహన్, వెంకట్‌నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూగ జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు

పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి



టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

షాబాద్: వ్యాధుల నుంచి మూగ జీవాలను రక్షించు కోవాలంటే వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడిడ్ పేర్కొన్నారు. శుక్రవారం అంతారం గ్రామంలో గొర్రెలకు, మేకలకు పారుడు వ్యాధి రాకుండా ఉండడానికి టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. జీవాలకు ఎటువంటి రోగాలు ప్రబలిన వెంటనే పశువైద్యాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

‘వలస’కు గాలం

- ఓటర్ల సమాచారం సేకరిస్తున్న ప్రధాన పార్టీలు
- కుల సంఘాలతో మంతనాలు
- జోరుగా విందు భోజనాలు

షాబాద్: అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న జరుగనుండడంతో ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులు వలస ఓటర్లకు గాలం వేస్తున్నాయి. గెలుపు కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ వలసదారులపై దృష్టి పెడుతున్నారు. ఈ ఎన్నికల్లో ఆయా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వలస ఓటర్ల వివరాలు సేకరించే పనుల్లో ప్రధాన పార్టీలు దృష్టి సారిస్తున్నాయి. చేవెళ్ల నియోజకవర్గంలో 10వేల మంది ఓటర్లు ఉంటారని ప్రధాన పార్టీలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వలస వెళ్లిన ఓటర్లకు సంబంధించిన బంధువులతో ప్రధాన పార్టీలకు చెందిన నేతలు టచ్‌లో ఉంటున్నారు. ఎన్నికల నాటికి ఓట్లు వేయించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఓటు వేసేందుకు వచ్చే వలస ఓటర్లకయ్యే ఖర్చులను రాజకీయపార్టీలు భరిస్తాయని జిల్లాలో ప్రచారం సాగుతుంది. గ్రామీణ ప్రాంతంలోని కులసంఘాల పెద్దలకు రాకీయనాయకులు మచ్చిక చేసుకునేందుకు జోరుగా విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఆయా కులసంఘాల నేతలను అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులు కలిసి తమను గెలిపించాలని విన్నవిస్తున్నట్లు తెలుస్తోంది. కుల సంఘాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, నేతలు అభ్యర్థులను కలిపిస్తున్నట్లు సమాచారం. గెలుపొందిన తర్వాత ఇచ్చే తాయిలాల గురించి పార్టీ అభ్యర్థులు కులసంఘాల నేతలకు హామీల వర్షం కురిపిస్తున్నారు. గ్రామాల వారీగా, పట్టణాల్లో వార్డుల వారీగా ప్రధాన పార్టీల నేతలు వారి అనుచరగణానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు.

స్థానిక నేతలతో రాయబారాలు..

నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న వారి వివరాలను స్థానిక నేతలతో కలిసి వివరాలు సేకరిస్తున్నారు. గ్రామాల్లో వారికి సంబంధించిన బంధువులు, కుటుంబసభ్యులతో మాట్లాడి వారి ఫోన్ నెంబర్లు తీసుకొని వారిని ఓటు వేసేందుకు



తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వలస కార్మికులను నవంబర్ 30 నాటికి ఓట్లు వేయడానికి కావాల్సిన ఏర్పాట్లను ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నాయి. హైదరాబాద్ ప్రాంతంలో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో మాట్లాడుతున్నారు. అంతేకాకుండా ఓటర్లు ఉన్న ఫోన్ నెంబర్లకు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సందేశాలు పంపుతున్నారు.

పతకం సాధించడం అభినందనీయం

సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి

మొయినాబాద్‌రూరల్: బంగారు పతకం సాధించడం అభినందనీయమని చేవెళ్ల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. ఈ నెల 2వ తేదీన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో 67వ ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లాస్థాయి బాక్సింగ్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ నిర్వహించారు. అండర్-17 బాక్సింగ్ విభాగంలో చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పదోతరగతి చదువుతున్న హిమచందన ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం శుక్రవారం మండలంలోని తోల్‌కట్ట సమీపంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హిమచందనను పాఠశాల సిబ్బంది సన్మానించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని రమదేవి పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



హిమచందనను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రమాదేవి

బ్రహ్మరథం పడుతున్నారు..



కోనదేవయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీర్లపల్లిశంకర్, చౌలపల్లిప్రతాప్‌రెడ్డి



కొందుర్గులో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

వీర్లపల్లి శంకర్

- బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్‌ను నమ్మే పరిస్థితి లేదని, బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌టీపీ సీనియర్ నేత కోనదేవయ్య, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు విజయకుమార్‌రెడ్డి, మహముదాభేగం, భీమమ్మ, మాజీ వార్డు సభ్యుడు పెంటయ్య, నర్సింహ్మా, రాయికల్ మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వీర్లపల్లిశంకర్, చౌలపల్లిప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా నియోజకవర్గంలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను కాపీ కొట్టారన్నారు. కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానలను అవలంభిస్తూ ప్రజా సమస్యలను గాలికొదిలేశారన్నారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్‌కి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాం సుందర్‌రెడ్డి, మహ్మద్‌అలీఖాన్‌బాబర్, యాదయ్య యాదవ్, గడ్డంశ్రీనివాస్ యాదవ్, రఘు, బాల్‌రాజ్‌గౌడ్, భార్గవ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్‌కి బ్రహ్మరథం పడుతున్నారని షాద్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలో ముస్లిం సోదరులు సయ్యద్ సైద్‌మంజన్ దర్గాలో గంధం, ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ నియంతృత్వ పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి బీఆర్ఎస్‌కు పట్టం కట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

పార్టీలో చేరికలు..

కొందుర్గు మండల కేంద్రానికి చెందిన 4వ వార్డు సభ్యుడు తీగలపల్లి గోపాల్ బీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, డంగు శ్రీనివాసు యాదవ్, మల్లేశ్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, జీబీ కృష్ణ, మానయ్య, రామయ్య గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



ప్రచారంలో ఇస్త్రీ చేస్తున్న కాలె యాదయ్య

ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

శంకర్‌పల్లి: అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌కి రెండు కళ్లు అని ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆయా రాష్ట్రాల్లోని ప్రజలు కోరుతున్నారన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మీ, శాదీ ముబారక్ వంటి పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకపోతుందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించాడు. ఈ ఎన్నికల్లో అమలు కానీ హామీలతో మాయమాటలు చెప్పే ప్రతి పక్షాల మాటలు నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మీ, ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ గోవిందమ్మ, కౌన్సిలర్‌లు శ్వేత, పార్శి రాధా, అశోక్ కుమార్, శ్రీనాథ్‌గౌడ్, చాకలి అశోక్, పీఏసీఎస్ చైర్మన్‌లు బద్దం శశిధర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, మండల అధ్యక్షుడు కావలి గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్‌ఖన్నా, యువజన విభాగం అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ యువజన విభాగం అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యువజన విభాగం నాయకుడు కాంతిరెడ్డి, గుడిమల్కాపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, మాజీ సర్పంచ్ శ్రీధర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో కుమ్మరిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి వెంకట్‌రెడ్డి, మ్యాగూడెం హన్మంతు తదితరులు అవినాశ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు చేసిందేమిలేదని విమర్శించారు. పదేళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సీఎం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న కుమ్మరిగూడ కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్ మోసాలను ఎండగట్టండి

కర్ణాటక ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రప్ప

చేవెళ్ల: కేంద్రంలో బీజేపీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలని కర్ణాటక ఎమ్మెల్యే, చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి చంద్రప్ప అన్నారు. శుక్రవారం చేవెళ్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా చేవెళ్లలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలకేంద్రంలోని అంబేడ్కర్, పూలే, జగ్జీవన్‌రామ్, ఐలమ్మ, పాపన్నగౌడ్, సాయన్నల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి రంగారెడ్డి కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో బీజేపీకి బలమైన బూత్‌స్థాయి క్యాడర్ ఉందన్నారు. ప్రజలకు మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అనేక పథకాలు కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ రత్నం ఓటర్లను కోరారు. మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, దేవుని శర్వలింగం, మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్, ఇంద్రాసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్లలో ఎన్నికల ప్రచారంలో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కేఎస్ రత్నం

జోరుగా ప్రచారం

కొత్తూరు: ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీల నాయకులు గ్రామాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తమ కార్యకర్తలతో కలిసి రోజుకు రెండు విడతలుగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని పెంజర్లలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు గతంలో చేసిన అభివృద్ధితో పాటు ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తించి పార్టీకి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డి, రమేశ్, ప్రవీణ్, గోవర్ధన్, శ్రీకాంత్‌రెడ్డి, పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌యాదవ్, డోలీ రవీందర్, రాజేందర్‌గౌడ్, శ్రావణ్ పాల్గొన్నారు.

యాదయ్య కుటుంబాన్ని ఆదుకోండి

మొయినాబాద్: సెంట్రింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన మేకగూడెం యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సెంట్రింగ్ యూనియన్ మండల అధ్యక్షుడు దర్శన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అమీర్‌గూడలో జరిగిన యాదయ్య అంత్యక్రియల్లో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. యాదయ్య కుటుంబ సభ్యులకు యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

మొయినాబాద్‌రూరల్: తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో తాత్కాలిక పద్ధతిన ఉపాధ్యాయ, అధ్యాపక ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ, బీఈడీ గల వారు అర్హులని తెలిపారు. ఈనెల 4 నుంచి ఆసక్తి గల అభ్యర్థులు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. పీజీటీ సోషల్ వేతనం రూ.18,200, పీజీటీ మ్యాథ్యమెటిక్స్ రూ.18,200, లైబ్రేరియన్ రూ.14,200 ఉంటుందన్నారు. మిగతా వివరాల కోసం 79950 10635 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

అందెలను గెలిపించండి

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అభ్యర్థించారు. శుక్రవారం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే శ్రీరాములును గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మన్సాన్‌పల్లి, మంఖాల్, సర్దార్‌నగర్ గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూంలను స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎంఐఎం కార్యకర్తలకు పంపిణీ చేశారని ఆరోపించారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి



సంగెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



విశ్వనాథ్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- మండలంలో జోరుగా ప్రచారం

కేశంపేట: కాంగ్రెస్‌కి ఓటు వేస్తే వచ్చేది కష్టకాలమేనని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మండలంలోని సంగెం, పుట్టోనిగూడ, వేములనర్వ, చింతకుంటపల్లి, సుందరపురం, కాకునూర్ గ్రామాల్లో శుక్రవారం మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధిపై ధ్యాసలేదని కుర్చీ కోసమే కుమ్ములాడుకుంటారన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి చూపించారన్నారు. రేణుక, పార్వతమ్మ, జగన్ నాయక్, లక్ష్మమ్మ, పీఏసీఎస్ చైర్మన్ గంద్ర జగదీశ్వర్‌గౌడ్, వైస్ ఎంపీపీ అనురాధ పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ నాయకుడు మురళీయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని విశ్వనాథ్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎక్కడ లేని అభివృద్ధి ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ మెనిఫెస్టో పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని రూపొందించారన్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశాడన్నారు. మరోసారి అంజయ్యయాదవ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, మోహన్ రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి



నక్కలపల్లిలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భీంభరత్



చేవెళ్ల: అల్లవాడలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్
- నియోజకవర్గంలో జోరుగా ప్రచారం

చేవెళ్ల: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సర్పంచ్ శైలజ, మహిళ అధ్యక్షురాలు సమత, సరిత, వీరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. అల్లవాడ, బస్తేపూర్, మీర్జాగూడ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ ప్రచారంలో టేకుపల్లి శ్రీనివాస్, ప్రభాకర్, మద్దెల శ్రీనివాస్, రమేశ్, వాజిద్, ఫరూక్, మహేశ్వర్‌రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని భీంభరత్ అన్నారు. శుక్రవారం తోల్‌కట్ట, ఎత్‌మార్‌పల్లి, నక్కలపల్లి, కంచమోనీగూడ, చాకలిగూడ గ్రామాల్లో మాణయ్య, షాబాద్ దర్శనలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భీంభరత్ పాల్గొని గడపగడపకు ప్రచారం కొనసాగిస్తూ ప్రజలను కాంగ్రెస్‌కి ఓటు వేయాలని అభ్యర్థించారు. నక్కలపల్లిలో మాజీ సర్పంచ్ బాలరాజ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు గౌరీరవిల ఆధ్వర్యంలో వంద మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం బాలరాజ్ మాట్లాడుతూ ప్రజా మార్పుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దర్శన్, రాములు, మాణయ్య, సత్యనారాయణ, నిరంజన్‌గౌడ్, మల్లేశ్, అంజయ్య పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని పామెన భీంభరత్ అన్నారు. శ్రీరాంనగర్, సురంగల్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి చేయ్యి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో అప్పులపాలు చేశారన్నారు. షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు మాణయ్య, సురేందర్‌రెడ్డి, మోత్కుపల్లి రాములు, సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు మల్లారెడ్డి, సత్యనారాయణ, ఎంపీటీసీ రాంరెడ్డి పాల్గొన్నారు.